జాతీయస్థాయిలో మంచిపేరు తీసుకోవాలి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కలెక్టర్, ఎస్పీ

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 17 : ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికితీసి జాతీయ పోటీలకు సిద్ధం చేయడం కోసం సీఎం కప్ క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని జెడ్పీ బాలుర హైస్కూల్ గ్రౌండ్‌లో జిల్లాస్థాయి క్రీడాపోటీలను ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలను 17వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో పాల్గొంటున్న క్రీడాకారులు జిల్లా ఖ్యాతిని పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన, డీవైఎస్‌వో సీతారాంనాయక్, డీఎస్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులసేవలు వినియోగించుకుంటాం

ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డిని సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

- ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 17 : విశ్రాంత ఉద్యోగుల సేవలను అవసరమైన సమయంలో వినియోగించుకుంటామని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతఉద్యోగుల సంఘం నాగర్‌కర్నూల్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. 75 ఏండ్లు పూర్తిచేసుకొని పెన్షన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగులకు 15మందిని సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ.. విశ్రాంతఉద్యోగులు అపార అనుభవాన్ని గడించి చక్కటి ఆరోగ్యంతో జీవనంగడపడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండలకార్యదర్శి యుగంధర్‌రెడ్డి, వార్డెన్ చెన్నయ్య, వెంకటశెట్టి, అబ్దుల్లా ఖాన్, పాండు, శ్రీనివాసులు, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

పుర కార్మికులను పర్మినెంట్ చేయాలి

- రాష్ట్ర కార్యదర్శి జైపాల్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 17 : మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని పురపాలిక సంఘం రాష్ట్ర కార్యదర్శి జైపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రమున్సిపల్‌స్టాఫ్, జౌట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శంషాబాద్‌లో ఐటీ హాల్‌లో జరిగే ఈ నెలా 28,29వ తేదీల్లో జరిగే రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో అన్ని మున్సిపల్ వివిధ విభాగంలో పని చేస్తున్న కాంట్రాక్ట్, జౌట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు.సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి శివశంకర్, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, విజయ్‌కుమార్, ఖాజా తదితరులు ఉన్నారు.

ఏఎన్ఎంలను అరెస్టు చేసిన పోలీసులు

పోలీస్ స్టేషన్‌లో అరెస్టుఅయిన ఏఎన్ఎంలు

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 17 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని ఏఎన్ఎంలు హైదరాబాద్ కమిషనరేట్ ముట్టడికి పిలుపునివ్వడంతో ప్రభుత్వం ముందుస్తుగా స్థానిక ఏఎన్ఎంలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెసు పార్టీ ఎన్నికల ప్రచారంలో కాంట్రాక్టు ఏఎన్ఎంలను ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో ఏఎన్ఎంలు మంజుల, వెంకటమ్మ, సుజాత, వసుందర ఉన్నారు.

తపాలా ద్వారా పథకాలు

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 17 : గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని తపాలా కార్యాలయాలద్వారా అమలు చేస్తున్నారని ప్రజలు తపాలా కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని జిల్లా తపాలా అధికారి సృజన్‌నాయక్ అన్నారు. మంగళవారం తపాలా కార్యాలయంలో మొక్కలునాటారు. అనంతరం తపాలా సేవలను సిబ్బందితో మాట్లాడారు. పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్‌మేనేజర్ ప్రసాద్, భవాని, పోస్టుమాస్టర్ రవి, బీపీఎంలు గోపాల్, వనజ, సుభాషిణి, నిరంజన్, శశింధర్ పాల్గొన్నారు.

కరాటేలో మెరిసిన విద్యార్థి

పతకాలతో అర్జున్‌మురళి

వెల్దండ, డిసెంబర్ 17 : మండలంలోని నగరాగడ్డ తాండకు చెందిన అర్జున్‌మురళి రాష్ట్ర స్థాయి కరాటేపోటీల్లో సత్తా చాటాడు. మంగళవారం పంజాబ్ రాష్ట్రంలోని లూధియానాలో 68వ జాతీయ స్కూల్ గేమ్ ఫెడరేషన్ కరాటే చాంపియన్‌షిప్ -2024 ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో అర్జున్‌మురళి పాల్గొని జాతీయస్థాయిలో సిల్వర్ పతకం, సాధించగా, రాష్ట్రస్థాయిలో బంగారుపతకం సాధించాడు. దీంతో తల్లిదండ్రులు, కరాటే మాస్టర్, ఉపాధ్యాయులు అర్జున్‌మురళి ని అభినందించారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, శ్రీమతి ఆలియా బేగం, భర్త: శ్రీ మహ్మద్ ఫియాజ్ యాకుబి (యజమాని) (ట్రైటిల్ డీడ్ కమ్ పాస్‌బుక్ నెం. T03180111470 కలదు)కి చెందిన మాధారం గ్రామం, ఊర్కొండ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా పద్ద గల సర్వే నెం. 39/ఈ/1/1/2లో ఎక. 2.00 గుంటలు లేదా 0.80 హెక్టార్లు, సర్వే నెం. 38/ఆ/1లో ఎక. 1.00 గుంటలు లేదా 0.40 హెక్టార్లు, సర్వే నెం. 41/అ/2లో ఎక. 0.05 గుంటలు లేదా 0.05 హెక్టార్లు, సర్వే నెం. 38/ఆ/2లో ఎక. 0.20 గుంటలు మరియు సర్వే నెం. 39/ఈ/1/1/1లో ఎక. 0.20 గుంటల విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తును నా క్లయింట్ కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు.

ఎవరికైనా పై సదరు విషయానికి సంబంధించి ఏదేని అభ్యంతరం లేదా ఇతర సమాచారం కలిగి ఉన్నచో వారు సదరు ప్రకటన తేదీ నుండి ఏడు (7) రోజులలోగా వ్రాతపూర్వకంగా అభ్యంతరాలను మరియు అన్ని సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. ఎలాంటి అభ్యంతరాలను అందనిచో ఎటువంటి క్లెయిమ్‌లు లేవని భావించబడును మరియు ఆ తరువాత అందిన ఏవేని క్లెయిమ్‌లు పరిగణించబడవు. నా క్లయింట్ సేల్‌డీడ్ రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు.

దేవాకర్.పి, అడ్వకేట్
ప్లాట్ నెం. 180/పి, త్రిమూర్తి కాలనీ, రోడ్ నెం. 4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500 026,
ఫోన్: 27055585 / 27716501 / 27731757/ 27735558, మొబైల్ నెం. 9849025380.

కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం చెల్లింది

- రైతుల అరాచకాలను భగ్నమన్న నిరసనలు
- బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు
- ర్యాలీలు, అంబేద్కర్ విగ్రహానికి వినతులు, నల్లబ్యాడ్జీలతో నిరసన

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 17 : రాష్ట్రంలో రైతన్నలపై పెరుగుతున్న అరాచకాలు, లగచర్ల రైతుల అక్రమ అరెస్టుపై జిల్లాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాలు సర్వత్రా భగ్గుమన్నాయి. జిల్లా కేంద్రంలోని మాజీఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఇంటి నుంచి గులాబీ శ్రేణులు ర్యాలీగా తరలివచ్చి ప్రధాన కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీజెడ్పీటీసీ శ్రీశైలం మాట్లాడుతూ.. రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందని విమర్శించారు. ముఖ్యంగా దళిత గిరిజనులపై తీవ్ర అణచివేతకు గురవుతున్నారన్నారు. తర తరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసేకుట్ర చేస్తోందని మండిపడ్డారు. మార్పు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులను నట్టేటా ముంచుతున్నారన్నారు. గత బీఆర్ఎస్‌ప్రభుత్వం అమలు చేసిన స్కీములన్నింటినీ ఎత్తివేసే పనిలో పడ్డారని విమర్శించారు. రైతుబంధు, పంటల సబ్సిడీ వంటిని వేశారన్నారు. ఇప్పటికైనా కండ్లు తెరుచుకొని రైతులపై అమానుష చర్యలను మానుకొని రైతులపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా విత్‌డ్రా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పనాభాస్కర్‌గౌడ్, నాయకులు మన్నెపురెడ్డి, నరేందర్, గంగాధర్, వెంకట్రాములు, భాస్కర్‌గౌడ్, పాండు, వెంకటయ్య, ప్రమోద్, రామస్వామి, ముఖేశ్, సంతోష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు

బిజినేపల్లి, డిసెంబర్ 17 : రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలు, అణచివేత, సీఎం రేవంత్‌రెడ్డి లగచర్ల రైతులపై అరాచకాలను నిరసిస్తూ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు పార్టీ శ్రేణులు నిరసన నిర్వహించారు. రహదారి కూడలిలో ఆందోళన నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కాగా ఆందోళన చేపట్టిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, మహేశ్వర్‌రెడ్డి, పులెందర్‌రెడ్డి, కృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాల్‌రాజు, ఆంజనేయులు, వంశీ, చంద్రారెడ్డి, లక్ష్మయ్య, గోపాల్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

అసమర్థ పాలన...నియంత పోకడలు

తిమ్మాజిపేట, డిసెంబర్ 17 : ప్రజాపాలన అంటు ప్రజల హక్కులను ప్రభుత్వం అనగదొక్కుతుది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైల్లో తోస్తున్నారంటు గులాబీ నాయకులు ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మంగళవారం మండలకేంద్రంలో పార్టీ శ్రేణులు అంబేద్కర్ విగ్రహం వచ్చి నిరసన వ్యక్తం చేస్తూ రైతులను వెంటనే విడుదల చేయాలని, కేసులు ఎత్తివేయాలన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జోగుప్రదీప్, మాజీఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీసర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో విండో వైస్ చైర్మన్ రాందేవ్‌రెడ్డి, మాజీసర్పంచ్ మురళీధర్‌రెడ్డి, హుస్సేని, మల్లయ్య, స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, మోహనచారి తదితరులు పాల్గొన్నారు.

గులాబీ నేతల నిరసనలు

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 17 : లగచర్ల రైతులను విడుదల కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గులాబీ శ్రేణులు అంబేద్కర్ విగ్రహానికి వినతలు అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగంపై ప్రమాణంచేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అడుగడుగున కాలరాస్తోంది. ముఖ్యంగా దళితగిరిజన రైతులను రాజ్యాంగానికి వ్యతిరేక చర్యలవల్ల తీవ్రంగా అణచివేతకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకుడు కట్టాశ్రీనివాసులు, మాజీ ప్రజాప్రతినిధులు నరేందర్‌రెడ్డి, కాటం జంబులయ్య, రాంచందర్‌యాదవ్, దేవనికుమార్, పుట్టపాగ రాముడు, శేఖర్, కలర్ మహేశ్, పాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, డిసెంబర్ 17 : రైతులను అరిగోస పెడుతూ, రైతుల ఉసురు ముట్టించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం చెల్లిందని మున్సిపల్‌చైర్మన్ ఎడ్మ సత్యం, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు విజయ్‌గౌడ్ మండిపడ్డారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, బేడీలు వేసిన కాంగ్రెస్ విధానాలకు నిరసన తెలిపారు. బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపులో భాగంగా మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తిలో పాలమూరు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. రైతులపై అనుసరిస్తున్న విధానాలపై బీఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గోవర్ధన్ సూర్యప్రకాశ్‌రావు, బావండ్ల మధు, గణేశ్, సుశీల, రుక్నొద్దీన్, బాలయ్య, సైదులు, తాహెర్‌అలీ, బోజిరెడ్డి పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, డిసెంబర్ 17 : రైతులను జైల్లో పెట్టి చిత్ర హింసలకు గురి చేయడం, బేడీలు వేయడం కాంగ్రెస్ నిరంకుశపాలనకు నిదర్శనమని మాజీఎంపీపీ పుట్టా రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మంగళవారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పిలుపుమేరకు కాంగ్రెస్ పాలనకు నిరసనగా నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ శేఖర్, ఉపసర్పంచ్ నిరంజన్, యూత్‌అధ్యక్షుడు యాదగిరి, పోలె అశోక్, నిరంజన్, మధుసూదన్‌రెడ్డి, హన్మంతు, లింగం, రాజు, కొండల్, శేఖర్, శ్రీను, రవి, సక్రు, మహేశ్, దశరథ్, చెన్నయ్య ఉన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

అచ్చంపేటటౌన్, డిసెంబర్ 17 : లగచర్ల రైతులపై అక్రమకేసులు ఎత్తివేయాలని మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్ల నర్సింహాగౌడ్ అన్నారు. మంగళవారం మాజీ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదేశానుసారం అచ్చంపేట పట్టణంలోని లింగాల చౌరస్తాలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లగచర్ల రైతులపై కేసులు పెట్టి కాంగ్రెస్ నిరంకుశ విధానాలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మనోహర్ ప్రసాద్, రమేశ్ రావు, అమీనోద్దీన్, శంకర్ మాదిగ, జగదీశ్, అజ్జు, రవినాయక్, దేవా, రాజు తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి ఇస్తున్న దృశ్యం

తెలకపల్లిలో నిరసన ర్యాలీ

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 17 : లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కాంగ్రెస్ నిరంకుశ పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు తెలకపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన ర్యాలీ చేపట్టి, అంబేద్కర్ విగ్రహాని కి వినతిపత్రం అందజేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిని అందజేశారు. కార్యక్రమంలో హన్మంత్‌రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడూరులో..

తాడూరు, డిసెంబర్ 17 : లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ పిలుపుమేరకు అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నేతలు వినతిని మంగళవారం అందజేశారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు తిరుపతిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బాలగౌడ్, లక్ష్మయ్య, శేఖర్‌గౌడ్, పర్వతాలు, రాజుగౌడ్, కృష్ణయ్య, మశన్న, రాములు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాజిపేటలో అంబేద్కర్ విగ్రహానికి వినతి..

కల్వకుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి వినతి..

వెల్దండలో నల్లబ్యాడ్జీలతో ర్యాలీ చేస్తున్న నాయకులు..

అచ్చంపేటలో అంబేద్కర్ విగ్రహానికి వినతి ఇస్తున్న దృశ్యం

వెల్దండలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం..

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న నాయకులు



నాగరకర్నూల్‌లో మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ శ్రీశైలం

తెలకపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి వినతి ఇస్తున్న నాయకులు

తిమ్మాజిపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి వినతి ఇస్తున్న దృశ్యం

తాడూరు అంబేద్కర్ విగ్రహానికి వినతి అందజేస్తున్న..

పట్టువిడువని సమగ్రశిక్షా ఉద్యోగులు

- కండ్లకు గంతలు కట్టుకొని నిరసన
- 8వ రోజుకు చేరిన సమ్మె
- డీఈవో, ఎంఈవో కార్యాలయాల్లో స్తంభించిన అడ్మినిస్ట్రేషన్

నాగర్‌కర్నూల్‌లో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న సమగ్రశిక్షా ఉద్యోగులు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 17 : తమ సమస్యల పరిష్కారానికై విద్యాశాఖలోని తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె పట్టువిడవకుండా కొనసాగిస్తున్నారు. దీంతో వారం రోజులుగా నాగర్‌కర్నూల్‌లోని డీఈవో, జిల్లాలోని ఎంఈవో కార్యాలయాలు మూతబడ్డాయి,అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా స్తంభించిపోయింది. విధులుమానేసి సమస్యలపై రోజుకోవేశంతో నిరసన తెలియజేస్తున్నా ప్రభుత్వం పట్టింపు లేకుండా ఉంది. ఇందులో కేజీబీవీ, యూఆర్ఎస్ పాఠశాలలో బోధన పూర్తిగా నిలిచిపోయింది. పాఠశాల విద్యావ్యవస్థ, అడ్మినిస్ట్రేషన్, యూడీఐఎస్ఈ, ఏఏపీఏఆర్, ఎండీఎం ఆన్‌లైన్ పనులు సైతం కుంటుపడుతున్నాయి. ఒకనాడు ప్రస్తుత సీఎం మీ సమస్య టీ తాగినంత సేపుపట్టదు పరిష్కరించడానికంటూ హేళనగా మాట్లాడే కానీ సమస్యను పరిష్కరించడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం జిల్లా కేంద్రంలో సమగ్రశిక్ష ఉద్యోగులు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని భీష్మించి కూర్చున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రకాశ్, కోశాధికారి సందీప్, సాయికుమార్, సుధాకర్‌పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, డిసెంబర్17 : తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని టీయూటీఎఫ్ జిల్లాధ్యక్షుడు శైలం, ప్రధాన కార్యదర్శి రవీందర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు వారు మద్దతిచ్చి సంఘీభావం తెలిపారు

కూల్చివేతలతో సంబంధం లేదు

- సస్పెన్షన్‌లో ఉన్నాను.. హామీ పత్రంలో తెలియకుండా నా పేరు రాశారు
- పంచాయతీ కార్యదర్శి జయంత్

దోమలపెంట, డిసెంబర్ 17 : నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంటలో ఈ నెల 11వ తేదీన చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేతతో తనకు ఎటువంటి సంబంధం లేదని దోమలపెంట పంచాయతీ కార్యదర్శి జయంత్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు తనను సస్పెండ్ చేయడంతో ఈ నెల4 నుంచి అమ్రాబాద్ ఎంపీడీవో వెంకటయ్య మన్ననూర్ పంచాయతీ కార్యదర్శి భీముడుకు ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పారన్నారు. అయితే, భీముడు ఈ నెల 11న దోమలపెంట గ్రామంలో మహేశ్ హోటల్‌ను కూల్చివేశాడని.., రికార్డులు, బాధ్యతలు అప్పగించమని చెబితే తాను అక్కడికి వెళ్లాల్సి వచ్చిందన్నారు. అక్కడ జరిగిన కూల్చివేతతో తనకు సంబంధం లేదని, అయినా తాను సస్పెన్షన్‌లోనే ఉన్నానన్నారు. మహేశ్‌కు ఇచ్చిన హామీపత్రంలో తన ప్రమేయం లేకున్నా.., తెలియకుండానే పంచాయతీ కార్యదర్శి భీముడు తనపేరు రాసి అందరినీ తప్పుదోవ పట్టించారన్నారు. అక్టోబర్ 21వ తేదీనే డీఎల్‌పీవో కూల్చివేతలను తొలగించాలనగా.. కోర్టు ఉత్తర్వులను గౌరవించి కూల్చివేయించలేదని తెలిపారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 17 : ఆక్రమఅరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సీఐటియూ జిల్లా సహాయకార్యదర్శి రామయ్య అన్నారు. మంగళవారం చలో హైదరాబాద్‌కు వెళ్తున్న కార్మికులకు అరెస్టుచేశారు. వారిలో వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు రామకృష్ణ, అబ్దుల్లా ఉన్నారు.

పారిశుధ్య కార్మికుల అరెస్టు

కోడేరు, డిసెంబర్ 17 : పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వడంలేదని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్‌కు తరలివెళ్తున్నారు. ముందస్తుగా కార్మికులను అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో సాయిబాబు, కృష్ణయ్య, పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్‌రూరల్, డిసెంబర్ 17 : పంచాయతీ కార్మికుల చలోహైదరాబాద్‌కు వెళ్తుండగా కార్మికులను అరెస్టుచేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో నాయకులు బాలస్వామి, బాలరాజు, పరమేశ్ పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, డిసెంబర్ 17 : మండల కేంద్రమైన బిజినేపల్లిలో మంగళవారం పోలీసులు పంచాయతీ కార్మికులను అరెస్టు చేశారు. సంఘాల పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న కార్మికులను ముందస్తుఅరెస్టు చేశారు. కార్యక్రమంలో శ్రీశైలం, యశ్వంత్, వెంకటేశ్ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో పోలీస్‌స్టేషన్‌లో కార్మికులను అరెస్టుచేసిన దృశ్యం

కోడేరు పోలీస్టేషన్‌లో పారిశుధ్య కార్మికులు

చిన్నారులపై వీధికుక్కల దాడి

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 17 : చిన్నారులపై వీధికుక్కలు దాడిచేసి గాయపడిన ఘటన మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలోని నెల్లికొండలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లికొండలో పాఠశాలకు వెళ్లి వస్తున్న చిన్నారులపై దాడిచేసి గాయపర్చాయి. దీంతోవెంటనే స్థానికులు గమనించి కుక్కలను తరిమేసి గాయపడ్డ చిన్నారులను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించారు.

ఎన్నికల్లో 5శాతం రిజర్వేషన్ కల్పించాలి

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 17 : పంచాయతీ ఎన్నికల్లో దివ్యాంగులకు జనాభా దామాషా ప్రకారం 5శాతం రిజర్వేషన్ కల్పించాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలో జరగబోయే పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో దివ్యాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చినందున అసెంబ్లీ సమావేశాల్లో బిల్లుపెట్టాలని ఆయన కోరారు.

ఐదు శాతం రిజర్వేషన్‌ను కల్పించాలి

అమ్రాబాద్, డిసెంబర్ 17 : రాబోయే పంచాయతీ ఎన్నికల్లో దివ్యాంగులకు జనాభా దామాషా ప్రకారం ఐదు శాత